పత్రికాప్రకటన                                                                 కాకినాడ, 27.6.2018

అపరిశుభ్ర, ప్రమాదకర పరిస్థితులలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులందరికీ రక్షణ ఆహార్యాలు, ఆచ్ఛాదనలు తప్పని సరిగా పంపిణీ చేయాలని నేషనల్ కమీషన్ ఫర్ సఫాయి కర్మచారీస్ సభ్యులు జగదీష్ హిరెమణి మున్సిపల్ ఆధికారులకు సూచించారు.

బుధవారం జిల్లాలో పర్యటించిన కమీషన్ ఫర్ సఫాయి కర్మ చారీస్ సభ్యులు జగదీష్ హిరెమణి ఉదయం కాకినాడ నగరంలో పర్యటించి పారిశుద్య కార్మికుల జీవన, ఉద్యోగ పరిస్థితులను పరిశీలించారు. ఇందులో భాగాంగా ఆయన జడ్పి సెంటర్, పాత బస్‌స్టాండ్, పిఆర్ బాలుర పాఠశాల రోడ్, సూర్యనారాయణ పురంలలో పర్యటించి, పారిశుద్య పనులు నిర్వహిస్తున్న కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రదేశాలలో కార్మికులు కాళ్లకు చెప్పులు కూడా లేకుండా వ్యర్థాలు తొలగిస్తుండం ఆయన గమనించి, అపరిశుభ్ర ప్రదేశాలలో పనిచేకే కార్మికులు అనారోగ్యాలకు గురైయ్యే ప్రమాదం ఉన్నందున అందరికీ గ్లౌజులు, చెప్పులు, ఆప్రాన్‌లు, ధూళిదుమ్ము అపే ముక్కు మాస్కులు తప్పని సరిగా పంపిణీ చేసి, వాటిని పారిశుద్య కార్మికులు తప్పని సరిగా వాడేలా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన కాకినాడ ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్‌ను సందర్శించి పారిశుద్య కార్మికుల పరిస్థితులను తనిఖీ చేశారు. బస్ స్టాండ్‌లో కాంట్రాక్టర్ 17 ఏళ్ల బాలుడిని శానిటేషన్ పనుల్లో నియమించడం, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించపోవడం గుర్తించి, కాంట్రాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని డిపో మేనేజరుకు సూచించారు.

స్మార్ట్ శానిటేషన్ వాహనాలు భేష్ : స్మార్ట్ సిటీ ప్రోజెక్ట్ క్రింద కాకినాడ నగరంలో ప్రవేశ పెట్టిన విద్యుత్‌తో నడిచే ఈ-కార్ శానిటేషన్ వాహనాలను జాతీయ కమీషన్ సభ్యులు బుదవారం పరిశీలించారు. పర్యావరణానికి హాని కల్పించని ఈ-కార్ వాహనాలు పారిశుద్య కార్మికులకు వృత్తిపరమైన సౌకర్యంతో బాటు, హుందాగౌరవాలను కల్పిస్తాయన్నారు. ఈ వాహనాల సరఫరా దారులు, లబ్దిదారులకు కల్పిస్తున్న సబ్సిడీ, శిక్షణ అంశాలను ఆయన మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.శివపార్వతి, అడిషనల్ కమీషనర్ సత్యవేణి, ఆర్‌టిసి ఆర్ఎం రవికుమార్ శానిటేషన్ అధికారులు, ఎస్‌సి కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)